విద్యార్థులు పరీక్షల ఒత్తిడికి గురి కావద్దు...

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:విద్యార్థులు పరీక్షలను ఆస్వాదీస్తూ రాయాలి తప్ప ఒత్తిడికి గురి కావద్దని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థులకు పరీక్షల సీజన్ ప్రారంభమవుతుందని, ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 15నుంచి, 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఆందోళనలకు గురి కావడం వల్ల పరీక్షలు సరిగ్గా రాయలేరన్నారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోను ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంత మనస్తత్వంతో పరీక్షలు రాయాలని, అప్పుడే మంచి ఫలితాలు సాధిస్తారని సూచించారు. ఒక వేళ పరీక్షల సమయంలో ఏదైనా అనారోగ్యానికి గురైన లేక మరే ఇతర కారణాల చేత పరీక్ష సరిగ్గా రాయనున్న మనస్థాపం చెందవద్దని, వెంటనే సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి కాబట్టి విద్యా సంవత్సరం సైతం కోల్పోయే ప్రమాదం ఉండదన్నారు అందువల్ల జిల్లాలోని విద్యార్థులు ఏ ఒక్కరు భయాందోళనలు పడకుండా మంచి మానసిక స్థైర్యంతో సిద్దమై పరీక్షలు రాయాలని తెలిపారు. జిల్లా యంత్రాంగం తరపును పరీక్షల సమయంలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు, రూట్ వారిగా బస్సు, తాగునీరు, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స, శానిటేషన్ వంటి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదు..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త: పేద ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శనివారం వనపర్తి పట్టణంలోనిఎమ్‌సీహెచ్ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది వైద్యుల రిజిస్టర్ తనిఖీ చేసి విధి నిర్వహణలో

ఆసుపత్రి రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

సమయపాలన పాటించాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపీ జనరల్, ప్రసూతి విభాగాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయని మందులు, ఆహారం సకాలంలో అందుతున్నాయా అని ప్రశ్నించారు. ఆసుపత్రిలో ఏవైన సమస్యలు ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి..

నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి,మార్చి 04 ప్రభాత వార్త : ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలింగ్ నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లు, పో పోలీస్, రెవెన్యూ

సమావేశంలో పాల్గొన్న అధికారులు

అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో పిఓలు, మైక్రో అబ్జర్వర్లు (సూక్ష్మ పరిశీలకులు) పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు. ప్రతి పిఓ ఎన్నికల నిర్వహణ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే ఇక్కడ నివృత్తి చేసుకోవాలని ఎన్నికల రోజు ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకూడదని ఆదేశించారు.జిల్లాలో 5 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని మొత్తం ఓటర్లు 664 ఉన్నారని 13వ తేదీ రోజు ఉదయం 8 గం.లకు పోలింగ్ ప్రారంభం అవుతుందని సాయంత్రం 4 గం.ల వరకు పోలింగ్ ముగుస్తుందన్నారు. పోలింగ్ కేంద్రంలో ముందు రోజు అన్ని ఏర్పాట్లు సమకూర్చుకోవడం మొదలుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం, పోలింగ్ నిర్వహణ ప్యాకింగ్ వరకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 12వ తేదీ రోజు జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాలలో డిస్టిబిషన్ ఉంటుందని అక్కడి నుండి రెండు రూట్‌లలో పూర్తి బందోబస్తుతో ఎన్నికలు సజావుగా అయ్యేటట్లు చూడాలన్నారు. ఎన్నికల కేంద్రాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలన్నారు. నీటివసతి, లైటింగ్, ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయము చేరేటట్లు చూడాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా అధికారులు కృష్ణమచారి, లియాఖత్ అలీ, జూన్ సుధాకర్, తహసిల్దార్లు, ఎంపిడిఓలు, సిఐలు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు పకడ్బంది చర్యలు..

నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

ఈవీఎం, వీవీ ప్యాట్‌లను పరిశీలిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:జిల్లాలో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు పకడ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం, వీవీ ప్యాట్‌లను భద్రపరిచే గోదాంను కలెక్టర్ పరిశీలించారు. హైదరాబాద్ ఈసీఐఎల్ నుంచి జిల్లాకు నూతనంగా వచ్చిన 1209 వీవీ ప్యాట్లను బార్కోడింగ్ ఆధారంగా స్కానింగ్ నిర్వహించే ప్రక్రియను కలెక్టర్ను పరిశీలించారు. వీవీ ప్యాట్ల స్కానింగ్‌ను ఎలాంటి పొరపాట్లు జరగకుండా అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రెవెన్యూ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. గోదాం పరిసరాలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉండాలని అధికారులకు సూచనలు చేశారు. సీసీ కెమెరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రతపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఎన్నికల డీటీ రవికిరణ్, కరుణాకర్, ఎన్నికల డీటీ సంబంధిత అధికారులు ఉన్నారు.

మహిళా దినోత్సవ సందర్భంగా..

వడ్డీ రుణాలు మంజూరు..!

వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

- ఆకస్మికంగా గుండె సమస్య - సడన్ కార్డియక్ అరెస్ట్ వచ్చే వారి ప్రాణాలను సి.పి.ఆర్ చేయడం ద్వారా కాపాడవచ్చు...

- కంటి వెలుగులో పరీక్షల సంఖ్య తగ్గకుండా చర్యలు తీసుకోవాలి...

- ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:కోవిడ్ తర్వాత వయస్సుకు సంబంధం లేకుండా ఆకస్మాత్తుగా హృద్రోగ సమస్య (సడెన్ కార్డియక్ అరెస్ట్) వచ్చి నిముషాల వ్యవధిలో వ్యక్తి ప్రాణము కోల్పోతున్నారని అలాంటి వారిని సి.పి.ఆర్ చేయడం వల్ల కనీసం ప్రతి పది మందిలో ఐదుగురి ప్రాణాలు కాపాడవచ్చునని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. శనివారం మధ్యాహ్నం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారితో కలిసి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సడెన్ కార్డియాక్ అరెస్ట్ వచ్చిన వారిని వెంటనే గుర్తించి సి.పి.ఆర్ చేయడం వల్ల ప్రాణం కాపాడవచ్చునని, అందువల్ల పోలీస్ సిబ్బంది, మున్సిపల్ అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలకు సి.పి.ఆర్ శిక్షణ ఇచ్చే కార్యక్రమం ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రణాళికలు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన వారిని జిల్లాలకు పంపించడం జరుగుతుందని, జిల్లాలో మంత్రులు, శాసన సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేసి జిల్లాలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించుకునేందుకు ప్రణాళికలు చేసుకోవాలని కలెక్టర్లను సూచించారు. కంటి వెలుగుపై సమీక్షిస్తూ ప్రిస్క్రిప్షన్ అద్దాలు వచ్చిన వాటిని వచ్చినట్లు పంపిణీ జరిగే విధంగా చూడాలని సూచించారు. ప్రతి రోజు కంటి పరీక్షలు 140 కి తగ్గకుండా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళా అనే కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని, ఇందులో భాగంగా మహిళలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులను గుర్తించి వైద్యం చేకూర్చే విధంగా ఆరోగ్య మహిళ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. దీని కొరకు రాష్ట్రంలో ఎక్కడైతే మహిళా డాక్టర్లు, మహిళా సిబ్బంది ఉన్నారో అలాంటి 100 పీహెచ్‌సీలు లేదా బస్తి దవాఖానాలను గుర్తించడం జరిగిందని, వీటిలో ప్రతి మంగళవారం మహిళలకు ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్యం చేయడం జరుగుతుందన్నారు. సమస్య గుర్తించిన మహిళలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వాసుపత్రుల్లో సైతం ఒక ఆరోగ్య మహిళా కియాస్కో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిపై విస్తృత ప్రచారం గావించి మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూర్చే విధంగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే విధంగా మహిళా దినోత్సవం సందర్భంగా 2018-19, 2019-20 సంవత్సరాలకు మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ మున్సిపల్ మహిళా సంఘాలకు కానుకగా 650 కోట్లు వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తున్నట్లు తెలియజేశారు. కలెక్టర్లు మార్చి 8వ తేదీన జిల్లాకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ జీవో 58,59,76,118ల పై సమీక్షా నిర్వహించారు. ప్రభుత్వ భూమి కబ్జా చేసుకొని ఇళ్లు నిర్మించుకున్న వాటిని గుర్తించి నిబంధనల ప్రకారం పట్టాలు ఇవ్వాలని కలెక్టర్లను సూచించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, పోడు భూముల పట్టాలు, అయిల్ ఫాం సాగు లక్ష్యాలపై సైతం సమీక్షా నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో కంటి వెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన ఉందని, రోజుకు సరాసరి 140 వరకు ప్రతి సెంటర్‌లో కంటి పరీక్షలు జరుగుచున్నట్లు తెలిపారు. పోడు భూములు, భూ సేకరణ చేసి ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించడం జరిగిందని, ప్రభుత్వం ద్వారా ఇచ్చే సూచనలు పాటించడం జరుగుతుందని తెలియజేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపాల్ సెక్రటరి రెవెన్యూ నవీన్ మిత్తల్, ఇతర ఉన్నతాధికారులు, జిల్లా నుంచి ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్ యూ.ఎల్.బి.మనుచౌదరి, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోతిలాల్, డీ.ఎఫ్.ఓ రోహిత్ గోపిడి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సుధాకర్‌లాల్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగులో జిల్లా మొదటి స్థానానికి

చేరుకునేలా అధికారులు కృషి చేయాలి:కలెక్టర్ కోయ హర్ష

నారాయణపేట ప్రతినిధి,మార్చి04 ప్రభాతవార్త: కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానానికి చేరుకునే లా అధికారులు కృషిచేయాలని కలెక్టర్ కోయశ్రీ హర్ష సూచిం చారు.శనివారం ఉదయం సింగారంచౌరస్తాలో గల స్కిల్ డెవల ప్‌మెంట్ సెంటర్‌లో కంటి వెలుగు సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా జరుగు తుందని రాష్ట్రంలోనే జిల్లాను కంటివెలుగు కార్యక్రమంలో మొ దటి స్థానంలో చేరుకోవాలని వైద్యశాఖను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కోరారు. కంటి వెలుగు కార్యక్రమం జిల్లాలో విజయవం తానికి కృషి చేస్తున్న కంటి వెలుగు టీంకు అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 92706 స్క్రీనింగ్ చేసుకోవడం జరిగింద ని 12782 మందికి రీడింగ్ గ్లాసులు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే సబ్ సెంటర్‌లకు వచ్చే రోగులకు క్షుణ్ణంగా వైద్య పరీక్ష లు నిర్వహించాలన్నారు. మొదటినెల గర్భవతులకు సబ్ సెంటర్‌లకు వచ్చే రోగులకు క్షుణ్ణంగా వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మొదటినెల గర్భవతులకు సబ్ సెంటర్‌లో లేకపోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారి వివరాలను నమోదు చేసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. తరువాత వారిని 102 వాహనంలో వైద్య పరీక్షల నిమిత్తం ప్రతినెల

సమావేశంలో పాల్గొన్న డాక్టర్లు, ఎఎన్ఎంలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు తీసుకురావాలన్నారు. ఎస్‌బి, ఎనిమియా పరీక్షలు నిర్వహించాలని ఎనిమియా నిర్ధారణ అయితే వారికి మాత్రలు ఇచ్చి వారిని వారానికి ఒక్కసారి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి వారానికి ఒక్కసారి అంగన్‌వాడి కేంద్రాలలో ఎనిమియా పై గర్భిణిల కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించాలన్నారు. ఎస్‌బి టెస్టులు చేయాలన్నారు. ఐరన్ తక్కువ ఉన్నవారికి మాత్రలు ఇవ్వాలన్నారు. బర్త్ ప్లాన్ ప్రకారం ప్రసవాలు చేయాలని 100 శాతం ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసవాలు చేయాలన్నారు. ఎనిమియా కేసులు లేకుండా చూడాలన్నారు. ఎఎంసికి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఎనిమియా చెక్ చేయాలన్నారు. కెసిఆర్ కిట్‌లో వారి వివరాలు నమోదు చేస్తున్నారా లేదా అని సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలన్నారు. ఆసుపత్రులలో మెరుగైన వైద్యాన్ని అందించాలని కోరారు. ప్రతి ఒక్కరికి టిబి స్క్రీనింగ్, ఎన్‌సిడి స్క్రీనింగ్ పెంచాలన్నారు. జిల్లాలో 5 ఆర్‌బిఎస్‌కె టీం కూడా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. వైద్య పరీక్షల అనంతరం వారికి ఇచ్చిన మాత్రలు వాడుతున్నారా లేదా వాడకపోతే ఆశా వర్కర్లకు సూచించాలన్నారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా.రాంమనోహర్‌రావు, డా. శైలజ,బిక్షపతి, డాక్టర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ భవనానికి రెండు కోట్లు..

మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్న ముదిరాజన నాయకులు, యువత

ముదిరాజ్ సంక్షేమానికి మంత్రి ఎంతో కృషి చేశారన్న ప్రజా ప్రతినిధులు

మహబూబ్‌నగర్ ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస కాలనీలో ముదిరాజ్ భవన్ నిర్మాణం కోసం రూ. 2 కోట్ల నిధులను అందజే స్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లాకు చెందిన ముదిరాజ్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువత మంత్రి శ్రీనివాస్‌గౌడ్, సీఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ చౌరస్తా వద్ద క్రేన్ ద్వారా భారీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి క్షీరాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా చరిత్రలో గతంలో ఎప్పుడు లేనంతగా ముదిరాజ్ భవన్ కోసం రూ. 2 కోట్లు కేటాయించడం పట్ల ముదిరాజ్ నాయకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

ఒక చిన్న కమ్యూనిటీ హాల్ కట్టాలన్నా చెప్పులు అరిగేలా తిరగాల్సి వచ్చేది...

గతంలో ఒక చిన్న కమ్యూనిటి హాల్ నిర్మించాలన్నా నాయకుల చుట్టూ చెప్పులరిగేలా తిరగాల్సి వచ్చేదని ముడా ఛైర్మన్ గంజి వెంకన్న తెలిపారు. శ్రీనివాస్‌గౌడ్ గత ఎనిమిది ఏళ్లలో కేవలం ముదిరాజ్ కమ్యూనిటీ హాళ్ల కోసమే సుమారు రెండు కోట్ల కేటాయింపు చేశారని అన్నారు. గతంలో కనివిని ఎరుగని విధంగా శ్రీనివాస కాలనీలో ముదిరాజ్ భవన్ కోసం రూ.2 కోట్లు కేటాయించడం ఎంతో గొప్ప విషయమని ఇందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్, ఎంపిపి బాలరాజు, కౌన్సిలర్లు కిశోర్‌కుమార్, పటేల్ ప్రవీణ్, నరెందర్, నవకాంత్, బిఆర్ఎస్‌కెవి జిల్లా అధ్యక్షుడు కృష్ణమోహన్, జిల్లా మత్స్యశాఖ పర్సన్ ఇంఛార్జి సత్యనారాయణ, నాయకులు రామకృష్ణ, దోమ పరమేష్, వర్ధ భాస్కర్, గోనెల రాజు, రాజు ఎన్టీఆర్, సత్యపాల్, తిమ్మసానిపల్లి రాజు, గంజి వెంకట్రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పనులు వేగవంతం చేయాలి..

నిర్లక్ష్యం చేస్తే పనులు ఇతరులకు అప్పగింత
ధర్మవరం చాగాపురం మన ఊరు మనబడి పనులను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

ఇటిక్యాల, మార్చి 04 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల వసతులు, సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం కింద నిధులు మంజూరు చేసిందని ఆ నిధులతో చేపట్టే పనులను పూర్తి చేసేందుకు వేగవంతం చేయాలని పనులపై నిర్లక్ష్యం వహిస్తే అట్టి పనులను ఇతరులకు అప్పగించి వారితో పనులు చేయిస్తామని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ధర్మవరం, చాగాపురం ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద చేపట్టే పనులను జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ పరిశీలించారు. ఇప్పటివరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు, మూత్రశాలలు, వంటగది, కంపౌండ్ వాల్‌పై గ్రామాలలో పనులు నేటికి ప్రారంభించకపోవడంతో విద్యా కమిటి ఛైర్మన్, సర్పంచ్‌లను ఆదేశిస్తూ వారం రోజుల్లో పనులు ప్రారంభించి మార్చి నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని చేసిన పనులకు బిల్లులు సకాలంలో ఇవ్వడం జరుగుతుందన్నారు.

పనులు ప్రారంభించాలని సర్పంచ్, విద్యాకమిటి ఛైర్మన్‌తో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పనులు సకాలంలో ప్రారంభించకుంటే వాటిపై నిర్లక్ష్యం చేస్తే పనులను ఇతరులకు అప్పగించి వారితో పనులు చేయిస్తామని కూడా సర్పంచ్ విద్యాకమిటి ఛైర్మన్‌లకు సూచించారు. అదేవిధంగా గ్రామాలలో సర్పంచ్‌లు, ఇతర పనులకు ప్రాధాన్యత ఇస్తూనే మన ఊరు మనబడి పథకం కింద పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు చొరవ తీసుకుని పాఠశాలలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయించాలని పంచాయతీరాజ్ డి సలీం,ఏఈ పాండురంగారావును ఆదేశించారు.అనంతరం చాగాపురం ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులతో జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి తొలిమెట్టని బాగా శ్రద్ధతో చదువుకుని మంచి

పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ఫలితాలు, ర్యాంకులు సాధించాలని భవిష్యత్తులో ఉన్న చదువులు చదివి ఆయా రంగాలలో రాణించాలని ప్రతి విద్యార్థి కూడా శ్రద్ధ పెట్టి చదువుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి పథకం కింద కార్పోరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించేందుకు అన్ని రకాల వసతులు కల్పిస్తుందని మొదటి విడతలో మంజూరు చేసిన నిధులతో సకాలంలో పనులు పూర్తిచేసి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా చూసుకోవాలని పాఠశాలలో పనులు చేసే విద్యా కమిటి ఛైర్మన్లు, సర్పంచ్‌లు, ఇతరులు సకాలంలో పనులు ప్రారంభించి పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే పనులను ఇతరులకు అప్పగించి వారితో చేయిస్తామని చేసిన పనులకు కూడా సకాలంలో పిల్లలు అందజేయడం జరుగుతుందని సంబంధిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు శ్రద్ధ తీసుకుని వారిచే పనులు పూర్తి చేయించాలో చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ ఆదేశించారు.

కార్యక్రమంలో ఎంపిపిఓ రాఘవ, ఎంపిఓ భాస్కర్ యాదవ్, పిఆర్‌డిఈ సలీం, ఏఓ పాండురంగారావు, ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

వార్త విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.
విలేకరులు కావాల్సిన ప్రాంతాలు
నారాయణపేట జిల్లా : నారాయణపేట టౌన్,రూరల్, క్రైం,ధన్వాడ, మరికల్, మక్తల్‌మండలం,రూరల్, మాగనూరు,ఊట్కూరు,కృష్ణ, నర్వ,కోస్గి, రూరల్ టౌన్, దామరగిద్ద, మద్దూర్, కొత్తపల్లి
అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి
ఇంటర్వ్యూ తేదీ: తేదీ: 6.03.2022 (సోమవారం) ఉదయం 11 గం.కు నారాయణపేట ఆఫీస్‌లో ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.
సెల్ : 9912570490,8247274501

అయోధ్య క్షేత్రానికి 28కోట్ల పుస్తకాల తరలింపు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ ధరాచార్య స్వామిజీ మహారాజ్ వారి కరకమలములచే మార్చి 17న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య క్షేత్రంలో అసర్పి భవన్ దగ్గర నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు శ్రీ రామ నామ స్థూపాన్ని ప్రతిష్టించనున్నారు. కావున ఆ స్థూపంలో ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీ రామ నామ లిఖిత 28 కోట్ల పుస్తకాలను స్థూపం క్రింద పెట్టి శ్రీరామ నామ స్థూపాన్ని ప్రతిష్టించనున్నారు. శనివారం రోజు ప్రత్యేక పూజలు నిర్వహించి 28కోట్ల శ్రీరామ పుస్తకాలను అయోధ్య క్షేత్రానికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు ప్రత్యేక వాహనంలో తరలించారు.

పేదలకు అండగా తెలుగుదేశం పార్టీ..

వనపర్తి టౌన్,మార్చి 04 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో 13వ వార్డులో వార్డు ఇంచార్జీ ఆవుల శ్రీను ఆధ్వర్యంలో రాంనగర్ కాలనీలో ఇంటింటికి తెలుగు దేశం వెళ్లడం జరిగింది. ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అండగా నిలిచారని తరువాత చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గ్రామాలలో మౌలిక వసతులు కల్పించి విద్య, వైద్య సాగునీటి ప్రాజెక్టులు సాధించి తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కృషి చేశారని వివరించారు. గడప గడపకు తిరిగి సభ్యత్వం అందించారు. మరోసారి తెలుగుదేశాన్ని ఆశీర్వదించాలని కోరారు. బాస్కర్, మాధవి, భాగ్యమ్మ, విజయమ్మ, మహిళలు అనేక సమస్యలు దృష్టికి తీసుకువచ్చారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని అన్నారు.

రాజావలి దర్గా ఉర్సు కరపత్రాలు విడుదల..

అమరచింత,మార్చి 04 ప్రభాతవార్త: ఈనెల 10,11, 12వ తేదీన అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని మహిన్విత హజరత్ సయ్యద్ షా రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాల కరపత్రాలు శనివారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ మహ్మద్ ఖాజా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల 10వ తేదీన వెండి దర్గాతో గ్రంధోత్సవం, 11వ తేదీన చాదర్ ఊరేగింపు, ఉర్సు హైదరాబాద్ వారిచే కవ్వలి కార్యక్రమం, 12వ తేదీన కత్మే ఖురాన్ ఫాతేహా, రాత్రి కవ్వాలి కార్యక్రమాలకు వివిధ ప్రాంతాల నుంచి కులమతాలకు అతీతంగా భక్తులు హాజరుకావడం సంతోషకరమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కృష్ణయ్య, బాల గోవిందం, రవి, జేసీబీ రాజేశ్వర్ రెడ్డి, జామియా మసీద్, రాజవలి దర్గా కమిటీ సభ్యులు మైను, రఫీ, మోహిన్, ఇంతియాజ్, ఖాదిర్, అజ్జు తదితరులు ఉన్నారు.

చెంచు కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ...

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:అప్పపూర్ చెంచు పెంట పరిధిలోకి రాంపూర్ పెంటలో గుడిసెలు కాలిపోయిన చెంచుల కుటుంబాలను శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సుధాకర్ లాల్ ఆధ్వర్యంలో పరామర్శించారు. చెంచు కుటుంబాలకు కావాల్సిన నిత్యావసర సరుకులు, కూరగాయలు, దుప్పట్లను సుధాకర్‌లాల్ తన బృందం సభ్యులతో కలిసి అందించారు. ప్రభుత్వ పరంగా కూడా సహాయ సహకారాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరి రమేష్‌రెడ్డి,వ ఐస్ చైర్మన్ శ్రీధర్, రెడ్ క్రాస్ సభ్యులు అశోక్ ప్రసాద్, లోక్యానాయక్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ

లింగాల,మార్చి 04 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులే ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. పాఠశాలలో 62 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఒకరోజు ప్రధానోపాధ్యాయురాలుగా వి. యోగిత, విద్యాశాఖ మంత్రి ఎ. అంకిత, ఆర్‌జెడిగా బి. సుప్రిత, జిల్లా కలెక్టర్ ఎ. తేజస్విని, డిప్యూటి కలెక్టర్ పి. శివవంకర్, విద్యాశాఖ అధికారి. ఎం. దుర్గాసాయి, జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి ఎం. దుర్గాసాయి, జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి ఎ. అరుణ్‌కుమార్, మండల విద్యాధికారి ఎ. లక్ష్మయ్య వ్యవహరించారు. ఛాత్రోపాధ్యాయులు విద్యాబోధన చేయడం పలువురిని ఆకట్టుకున్నాయి.ఉత్తమ విద్యాబోధన చేసిన ఛాత్రోపాధ్యాయులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ప్రేమ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బి. శేఖర్, ఉపాధ్యాయులు జి. శ్రీనివాసులు, అరవింద్, వెంకట్‌రాజు,శంకరయ్య, ఎ. శ్రీను, పురుషోత్తం, పరశురామ్, సుందరయ్య, విష్ణు, నిర్మల, సునితమ్మ, పిడి స్వరూప, జంగయ్య, నిరంజన్, చాంప్లి, రవికుమార్, అశ్రఫ్, అహ్మద్, రహీమా తదితరులు పాల్గొన్నారు.

వృద్ధ మహిళను రక్షించిన బ్లూ కోల్ట్ సిబ్బంది

ధరూర్,మార్చి 04 ప్రభాతవార్త : ధరూర్ మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాల్వలోకి దూకబోయిన మహిళను కాపాడిన ధరూర్ పిఎస్ బ్లూకోల్ట్ సిబ్బంది అయిన తిరుమలేష్ పిసి శ్రీనివాసులు హెచ్‌జీ కాపాడడం జరిగింది. మహిళను ధరూర్ పిఎస్‌కు తీసుకువెళ్లి శేఖర్‌రెడ్డి, ఎస్సై కు అప్పగించగా ఆ మహిళ వివరాలు తెలిపింది. తన పేరు రాణమ్మ (60) చంద్రఘాట్, అమరచింత మండలానికి చెందిన మహిళనని వివరించారు. ఒంటరి మహిళగా ఉండడం వలన, మానసికంగా ఆవేదన చెంది, ఆరోగ్యం సరిగా లేనందున, ఇంట్లో ఎవరికి చెప్పకుండా చనిపోవాలని నిర్ణయించుకుని ఈ రోజు జూరాల ప్రాజెక్టు నుండి కెనాల్ దగ్గర కాలువలో పడుతుండగా పోలీస్ వారు వచ్చి నన్ను రక్షించారు. నా కుటుంబ సభ్యులను ధరూర్ పిఎస్‌కు పిలిపించి, ఎస్సై శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి, వారికి అప్పజెప్పడం జరిగింది. కుటుంబ సభ్యులు, సిబ్బందికి, ఎస్సైకి ధన్యవాదాలు తెలిపారు. తిరుమలేష్, శ్రీనివాసులను ఎస్సై శేఖర్‌రెడ్డి అభినందించారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన వర్తక వ్యాపారులు..

గద్వాల ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి స్థానికేతర వ్యాపారుల నుండి మన ప్రాంత వ్యాపారస్తులు కాపాడాలని ఎమ్మెల్యేకు వర్తక వ్యాపారులు వినతి పత్రం సమర్పించారు. ఆంధ్ర పాలకుల చేత దగాపడ్డ తెలంగాణ, ప్రత్యేక తెలంగాణగా ఏర్పడిన తర్వాత గత జ్ఞాపకాలు తుడిచిపెట్టి కొత్త ఇగురులు చిగురిస్తున్నాయన్నారు. గద్వాల జనాభా దాదాపు 60 వేలకు పైగా ఉన్న ఈ ప్రాంతంలో బయటి వ్యాపారులు వచ్చి వ్యాపారాలు గాని వివిధ రంగాల్లో అడుగుపెడితే, ఈ ప్రాంతంలోని వాసులు చదువులు పూర్తి చేసుకున్న నిరుద్యోగులు ఏదో ఒకచిన్న వ్యాపారాలు చేసుకోవాలనే ఆలోచన కలిగి వంశపారంపర్యంగా వ్యాపారాలు చేసుకునే వారి జీవితాలు రోడ్డున పడకుండా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ ప్రాంత అభివృద్ధికి నడిగడ్డ వ్యాపారులు వ్యతిరేకం కాదని ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలు వస్తే దానిని సహృదయంతో ఆహ్వానిస్తాము ఎందుకంటే వాటివలన మన బిడ్డలకు ఉద్యోగాకాశాలు వస్తాయి. కానీ ఇక్కడికి వచ్చే వ్యాపారులు వ్యాపారాల ముసుగులో ఇక్కడ ప్రజలను మభ్యపెడుతూ చౌకపేరుతో నాసిరకం వస్తువులు అమ్మి ఇక్కడి ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, అసోసియేషన్ సభ్యులు కరాటే శ్రీహరి, గట్టు ఈశ్వరయ్య, లక్ష్మిరెడ్డి, బ్రహ్మం దాదాపు వంద మంది వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న వ్యాపారులు

వివి ప్యాడ్‌లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

గద్వాలజిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : జిల్లా అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. వివిప్యాడ్‌లు భద్రపరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన 903 వివి ప్యాడ్లను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవిఎం గోదాములో భద్రపరిచారు. జిల్లా అదపు కలెక్టర్ ఉదయం 9 గం.లకే ఈవిఎం గోదాంకు చేరుకుని రెండు పెద్ద వాహనాల్లో వచ్చిన 903 వివి ప్యాడ్‌లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశానుసారం వివి ప్యాడ్‌లు హైదరాబాద్ ఈసీఎల్ నుంచి జిల్లాకు రావడం జరిగిందన్నారు. అన్ని పెట్టే సంఖ్యల సరి చూసుకోవాలని వచ్చిన వివి ప్యాడ్ల సంఖ్యను హాజరైన రాజకీయ పార్టీ నిధుల సమక్షంలో చూయించి భద్రపరచాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాములు, గద్వాల తహసిల్దార్ వెంకటేష్, సూపరింటెండెంట్ వరలక్ష్మి, రాజు, ఆర్ఐ సురేష్, వైఎస్ ఆర్టీపి రెహమాన్, కాంగ్రెస్ ఇసాక్, బిఆర్ఎస్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

వివి ప్యాడ్‌లు తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

అంగన్వాడీ కేంద్రంలో బాలామృతం, గుడ్లు పంపిణీ..

శ్రీరంగాపురం,మార్చి04 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్ మూడులో వీహెచ్ఎస్ఎన్‌డీ ప్రోగ్రాం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ తల్లులకు గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం గురించి అవగాహన చేయడం జరిగింది. ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకి బాలామృతం, గుడ్లు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారుల సంరక్షణ, ఆరోగ్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నది. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలు బాలామృతం తదితర పోషకాహారాన్ని అందిస్తున్నది. దీనివల్ల చిన్నారుల్లో ఎత్తు, ఎదుగుదల, బరువు లోపాల నివారణకు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలనిస్తుండగా, బాలామృతం పౌష్టికాహార లోపాలను నివారిస్తున్నది. వయస్సుకు తగిన ఎత్తున తగిన ఎత్తుకు బరువుతో రేపటి తరం ఆరోగ్యవంతంగా తయారవుతున్నది. అంగన్వాడీ సెంటర్‌లో ఇచ్చే పోషక పదార్థాలను బాలింతలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్లు సూచించిన ప్రకారం క్రమం తప్పకుండా ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్ మంజులరాణి పిల్లల బరువులు, ఎత్తు కొలత తీసి పిల్లల తల్లిదండ్రులకు పిల్లల స్థితిని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు అనురాధ, ఆశావర్కర్ జ్యోతి, గర్భిణీలు, బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్లో బాలామృతం, గుడ్లు పంపిణీ చేస్తున్న ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్

సైన్స్ ఉపాధ్యాయులకు భూ సార పరీక్షలపై అవగాహన సదస్సు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఎన్సీఈఆర్టీ వారి సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఆవిష్కార సప్తాహ కార్యక్రమంలో భాగంగా శనివారం పాలెం వ్యవసాయ పరిశోధన కేంద్రం కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లాలోని సైన్స్ ఉపాధ్యాయులకు భూసార పరీక్షలకు ఒక్క రోజు ఓరియేంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాస్త్రవేత్తలు ప్రభాకర్‌రెడ్డి, విజయలక్ష్మిలు పాల్గొని ఉపాధ్యాయులకు భూ సార పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు అయితే ఆ విద్యార్థులు గ్రామాల్లో తమ తల్లిదండ్రులకు, గ్రామంలోని రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కల్పిస్తూ వ్యవసాయంలో లాభసాటిగా చేస్తూ ఉపాధి పెంచడం ఉత్పాదకతను పెంచడంలో తోడ్పడుతారని, అంతే కాకుండా నేలు కాలుష్యం నివారించడంలో కూడా తోడ్పడుతుందని తెలియజేశారు. జిల్లా రిసోర్స్ పర్సన్ సురేష్‌బాబు భూసార పరీక్షల గురించి ఎలా చేయాలో వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేల ఆరోగ్యం గురించి నేలకు జరుగుతున్న కాలుష్యం గురించి, నేలలను కాపాడుకోవాల్సిన అవశ్యకత గురించి వివరిస్తూ ప్రయోగాల ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మరోక శాస్త్రవేత్త విజయలక్ష్మి మాట్లాడుతూ నేల ఆరోగ్యం గురించి నేలల సంరక్షణ గురించి ప్రయోగపూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త ప్రభాకర్‌రెడ్డి

పెరిగిన గ్యాస్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా..

శ్రీరంగాపురం,మార్చి 04 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచినందుకు నిరసనగా శనివారం మండల కేంద్రలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కట్టెల పొయ్యి పై అంబలి చేసి నిరసన వ్యకనతం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోదీ పాలనలో సామాన్యుల జీవితం ప్రశ్నార్థకంగా మారిందని, కట్టెల పొయ్యి వెలిగించి వంటవార్పుతో మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పెద్దఎత్తున గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆర్.వెంకటస్వామి మాట్లాడుతూ వంట గదిలో మంట పెట్టిన మోదీ పతనం ప్రారంభమయ్యిందని కేంద్ర ప్రభుత్వం సామాన్యులపై పెనుభారం మోపసుతుందని, బీజేపీ పాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. ఎంపీపీ ఆర్.గాయిత్రి పృధ్వీరాజ్ మాట్లాడుతూ సిలిండర్ ధరలు పెంచి కేంద్రం పేదల నడ్డి విరుస్తోందని అన్నారు. వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. రూ.1175 గ్యాస్ కొనడం దారుణం అని అన్నారు. నల్లధనం వెలికి తీస్తానని గతంలో చెప్పిన మోదీ నేటికీ తీసేదే ముందని అన్నారు. సామాన్య ప్రజలకు మాయ మాటలు చెప్పి అందరు జరందన్ ఖాతా ఓపెన్ చేయండి అధికారంలోకి రాగానే ధన్ ధన్ అని ఒక్కొరికి అకౌంట్లో రూ.15లక్షలు వేస్తానని నేడు వేల కోట్లు విలువ చేసే ఆస్తులను మోదీ అమ్మకానికి పెట్టడం దారుణమని అన్నారు. అంతేకాక పెట్రోల్, డీజీల్, నిత్యవసరాల ధరల పెంపుతో సామాన్యుల జీవితం ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. రైతుబంధు సమితి అధ్యక్షుడు గౌడ్ నాయక్ మాట్లాడుతూ మోదీ పాలనలో బలిసినోడు ఇంకా ధనవంతుడు అయ్యాడు, పేదవాడు ఇంకా పేదవాడుగా మిగిలిపోతున్నాడని విమర్శించారు. నీట నికృష్ట పాలన దేశంలో కొనసాగుతుందని అన్నారు. పొద్దున లేస్తే కేసీఆర్ ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తిట్టడమే బీజేపీ నాయకుల పనిగా మరిందని అన్నారు. బీజేపీ ని గద్దె దించేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ ను స్థాపించడం జరిగిందని అన్నారు. మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యుడి పై మరింత భారం పెరిగే విధంగా మోదీ సర్కార్ నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నాగరాల సర్పంచ్ నిర్మల రాధాకృష్ణ మాట్లాడుతూ ఉజ్వల గ్యాస్ ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చి సబ్సిడీ ఇవ్వక పోగా నెలకొకసారి గ్యాస్ ధరలు పెంచుతుందని, కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణ గ్యాస్ ధరలు తగినగంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, కోఆప్షన్ ఆరిఫ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, తాటిపాముల వెంకటయ్య, వార్డు మెంబర్లు బోలెద్దుల ఆంజనేయులు, అలీం, బీఆర్ఎస్ యువనాయకులు నరేష్ నాయుడు, గుంటి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

వంటవార్పు నిర్వహిస్తున్న మండల బీఆర్ఎస్ నాయకులు

పుల్గర్‌చెర్ల గ్రామంలో హాత్ యాత్ర లో రంగినేని అభిలాషరావు

వీపనగండ్ల,మార్చి04 ప్రభాతవార్త: హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమం వీపనగండ్ల మండలం పుల్గర్‌చర్ల గ్రామంలోకి చేరుకుంది. పుల్గర్‌చర్ల గ్రామస్తులు రంగినేనిఅభిలాషరావు కి ఘనస్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా రంగినేని అభిలాష రావు గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్‌పార్టీ చేసిన సేవలను గుర్తు చేసూనత రాహుల్ గాంధీ సందేహాన్ని ప్రజలకు తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పెట్రోల్, డీజీల్ నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచుతూ సామాన్య ప్రజలను నట్టేట ముంచుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500 సిలిండర్ ఇస్తామని ప్రకటిస్తే వణుకుపుట్టిన బీఆర్ఎస్ నాయకులు ఇప్పుడు సిలిండర్ ధర తగ్గించాలని రోడ్డుపై ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. గ్రామంలోని రైతుల పంటల పొలాలు ఎండిపోతుంటే ఎమ్మెల్యే ఎక్కడ నిద్రపోతున్నారని అభిలాషరావు మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మనందరం కలిసి గెలిపించుకుంటేనే మన బ్రతుకులు మారుతాయని ఆయన ప్రజలకు తెలిపారు. ఆయన వెంట జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి పరమేష్, వీపనగండ్ల మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, తాలూకా సోషల్ మీడియా కన్వీనర్ రాజేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

హాత్ యాత్ర లో గ్రామస్తులతో రంగినేని అభిలాషరావు

మంత్రి నిరంజన్ రెడ్డి వారం రోజులు అందుబాటులో ఉండరు..

వనపర్తి టౌన్,మార్చి 04 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శస్త్ర చేయించుకున్నారని ఈ నేపథ్యంలో వారం రోజుల పాటు మంత్రి పక్ష్యంగా, ఫోన్ లో ప్రజలకు అందుబాటులో ఉండరని మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఆరోగ్య విషయంలో ఎవరూ ఆందోళన చేయవద్దని అప్పటివరకు ఏ సమస్య ఉన్న వనపర్తి, హైదరాబాద్ పేషీలలో అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

మూసపేట,మార్చి 04 ప్రభాతవార్త : మూసాపేట్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులై తోట విద్యార్థులకు పాఠాలు బోధించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. డీఈఓగా సోఫియాన్, ఎంఈఓ ఉపేందర్, తహసిల్దార్‌గా పర్విన్, ప్రధానోపాధ్యాయుడిగా సూర్యకుమార్, పిఇటిగా యశ్వంత్‌లు వ్యవహరించారు. ఉత్తమ పాఠాలు బోధించిన నరేష్, వరుణ్, విష్ణుప్రియలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నామాల రవిప్రకాష్, తిరుపతయ్య, రమాదేవి పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థికసాయం

వెల్దండ,మార్చి04 ప్రభాతవార్త:వెల్దండ మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన రవికుమార్ అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్‌నగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న రవి ఆర్థిక పరిస్థితి బాగలేనందున బీఆర్ఎస్ పార్టీ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్ రవిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో బాలీశ్వర్, యాదగిరి, కృష్ణ తదితరులు ఉన్నారు.

పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి రూ.1.50లక్షల విరాళం అందజేత

వెల్దండ,మార్చి04 ప్రభాతవార్త:వెల్దండమండలం ఖైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యాదవుల కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణం కోసం బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంజీవ్‌కుమార్, జీ యాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు సంయుక్తంగా కలిసి సిమెంట్ బస్తాల విరాళాన్ని గతంలో ప్రకటించడంతో... ఆలయ నిర్మాణానికి కావాల్సిన సిమెంట్ బస్తాలకు విలువ చేసే డబ్బులను సంజీవ్‌కుమార్‌యాదవ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు ఆలయ నిర్వాహకులకు అందించారు.

మార్చి నెల మొత్తం సదరం సర్టిఫికేట్లు జారీ చేస్తాం..

వనపర్తి ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త: జిల్లాలోని దివ్యాంగులంద రు మార్చి నెల 6వ తేదీ నుండి స్లాట్ లు బుక్ చేసుకొని వారికి కేటాయించిన తేదీల ఆధారంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సదరం సర్టిఫికేట్లు పొందవచ్చునని జిల్లా ఆసుపత్రి సూ పరిండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 6వ తేదీ సాయంత్రం 4గంటల తరువాత మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి సూచించిన తేదీలలో డాక్టర్లచేత వికలత్వ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని అర్హులైన వారు సదరం సర్టిఫికేట్లు పొందవచ్చునని సదరం కేంద్రానికి వచ్చే వారు మాస్కులు ధరించి రావాల్సిందిగా ఆయన ప్రకటనలో తెలిపారు.

వైఎస్ఆర్ టీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా తలకొండ మహేష్..

వనపర్తి టౌన్,మార్చి 04 ప్రభాతవార్త: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి జశ్వంత్ రెడ్డి ఆదేశానుసారం శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో పామిరెడ్డి పల్లి, పెద్దమందడి మండలాలకు చెందిన తలకొండ మహేష్ (లాయర్), వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా నియామకపత్రం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు చేతులమీదుగా నియామకపత్రం అందుకున్నారు. వనపర్తి టౌన్, మండలానికి చెందిన ముమ్మడి చాణక్య వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులుగా బొడ్డుపలి సతీశ్ కుమార్, జిల్లా యూత్ అధ్యక్షుల చేతుల మీదుగా నియామకపత్రం పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో టి.పరమేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నందిమల్ల బాలరాజు, జిల్లా నాయకులు వేదాంత్, జయకృష్ణ, కె.తేజ నాయుడు, తదితరులు ఉన్నారు.

కుల వృత్తుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాయి బ్రాహ్మణ భవనానికి రూ. 5 లక్షలు మంజూరు

తెల్కపల్లి,మార్చి 04 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కుల వృత్తుల, కుల సంఘాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని నాయీబ్రాహ్మణ సేవా సమితికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నిధుల నుండి నూతన కమిటి హాల్ భవన నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణ సేవా సమితి సభ్యులకు ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్ లెటర్‌ను ఎమ్మెల్యే అంజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ హనుమంతరావు, ఎంపిపి కొమ్ము మధు, టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈదుల నరెందర్‌రెడ్డి, ఎంపిటిసి రెడ్డపాకుల రమేష్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, ఉపసర్పంచ్ ఆర్. కృష్ణయ్య, రైతుబంధు అధ్యక్షుడు జి. మాధవరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తుమ్మ శివ, కొమ్ము శ్రీను, బంగారయ్య, నాయి బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు వెంకటేష్, రవి, మల్లేష్, వెంకటేష్,శివ, నరేష్, రామకృష్ణ, శేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సహాయక సంఘాలకు 10 కోట్ల రూపాయల రుణాలు అందజేయాలి

అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ

తెల్కపల్లి,మార్చి 04 ప్రభాతవార్త : ఈ నెల 15లోగా మిగిలిపోయిన స్వయ సహాయక మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల రుణాలను అంజేయాలని అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రం లోని శ్రీశక్తి భవనంలో కమ్యూనిటీ బేస్ రికవరీ మెకానిజం బ్యాంక్ ఆఫ్ బరోడా తెల్కపల్లి బ్రాంచ్‌కు సంబంధించిన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకు లింకేజీకి సంబంధించిన మండల టార్గెట్ 573 స్వయం సహాయ సంఘాలకు 34 కోట్లు టార్గెట్ టార్గెట్ ఉన్నది. ఇప్పటివరకు 245 స్వయం సహాయక సంఘాలకు 24 కోట్లు ఇచ్చామని ఇంకా 10 కోట్ల రూపాయలు 328 స్వయం సహాయక సంఘాలకు రుణాలు మార్చి 15 తారీఖు లోపల ఇప్పించాలని సూచించారు. తీసుకున్న రుణాలను సరైన సమయంలో చెల్లించాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎం అరుణాదేవి, బ్యాంకు మేనేజర్ ఉదయ్‌కుమార్, ఎబిఎన్ నిరంజన్, సిసిలు రాము, నిరంజన్, విఒఎలు ఖాజాజీ, విజయ, ఫర్హాద్ బేగం, గిరిజ, నీలమ్మ, బాబు, రాము, రజిత, భాగ్యలక్ష్మి, రేణుక, నాగేష్, వెంకటమ్మ, శివ పాల్గొన్నారు.

బలరామ జయంతిని నిర్వహించిన రైతులు..

వనపర్తి రూరల్,మార్చి 04 ప్రభాతవార్త: వనపర్తి మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామంలో శ్రీ బలరామ జయంతి సందర్భంగా గ్రామస్తులు గోవులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎద్దులను అందంగా ముస్తాబు చేశారు. గ్రామంలోని రైతులు శ్రీకృష్ణ బలరామ కాషాయం జెండాలు పట్టుకొని నరగామంలో సంబరాలు చేశారు. అనంతరం రైతులు బలరామ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రైతు సైన్యం అధ్యక్షుడు కందురు చిన్నయ్య యాదవ్, కార్యకర్తలు జబ్బు పీరయ్య యాదవ్, కావలి బాలచంద్రయ్య, సింగోటం రవి యాదవ్, గువ్వల బాలరాజు, భగవంతు యాదవ్, మేడమోని మహేష్, వడ్ల వేణు కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వనపర్తి టౌన్,మార్చి 04 ప్రభాతవార్త: జిల్లా న్యాయసేవాధికారి సంస్థ వనపర్తి ఆధ్వర్యంలో నేషనల్ కమీషన్ ఫర్ ఉమెన్ ఆదేశానుసారం న్యాయ విజ్ఞాన సదస్సు కస్తూర్బా జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.రవి కుమార్ మాట్లాడుతూ భరణం, వివాహం, విడాకులు, మహిళలకు సంబందించిన హక్కులు, ఆస్తులు వరకట్న నిషేదం, గృహహింస చట్టాల పై, స్త్రీలవేదింపుల పై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు షాకీర్ హుస్సేన్, కృష్ణయ్య ,కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మూసపేట,మార్చి 04 ప్రభాతవార్త : మూసపేట మండల పరిధిలోని సంకల్‌మద్ది గ్రామానికి చిత్తర జయన్న (65) మృతిచెందాడు. మూసాపేట ఎస్సై నరేష్ కథనం ప్రకారం సంకల్‌మద్ది గ్రామానికి చెందిన చిత్తరా జయన్న శుక్రవారం సాయంత్రం చేపట వేటకు పెద్దవాగులోకి వెళ్లాడని దురదృష్టవశాత్తు చేపలకు వేసిన వల కాలుకు చుట్టుకుని నీళ్లలో పడి మృతి చెందాడని చెక్‌డ్యాం దగ్గర మృతదేహాన్ని గుర్తించి శనివారం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించామని తెలిపారు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:సివిల్ జడ్జి శిరీష

కొత్తకోట,మార్చి 04 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూర్ సివిల్ జడ్జి శిరీష అన్నారు. శనివార కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో పట్టణ వాసులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సివిల్‌జడ్జి మాట్లాడుతూ కానాయపల్లి గ్రామానికి చెందిన యువన్యాయవాది శంకర్ సాగర్ ను లీగల్ హెడ్ ప్యానల్ అడ్వకేట్ గా నియమించడం జరిగిందని, న్యాయవాదికి ఫీజు చెల్లించలేని నిరుపేదలు ఎవరైతే ఉంటారో వారు మున్సిపల్ కార్యాలయంలో ప్యానల్ అడ్వకేట్ శంకర్ సాగర్‌ను సంప్రదించి సలహాలు, సూచనలు పొందాలని అన్నారు. సమాజంలో కొందరు చట్టాలపై అవగాహన లోపంతోనే తప్పిదాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరు న్యాయ చట్టాలను తెలుసుకోవాలని సూచించారు. పుట్టుకతొ ఎవరు నేరస్తులు కారని, క్షణికావేశంతో గానీ చట్టాల గురించి తెలియకనే చిన్న చిన్న తప్పిదాలతొ నేరస్తులుగా మారుతున్నారని అన్నారు. న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్స్ మోహన్ కుమార్, శివన్న, రమణ, రాములు యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశిని, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, పట్టణ వాసులు తదితరులు ఉన్నారు.

పది పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి...

-విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూసుకోవాలి

-జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

సమీక్షా సమావేశానికి హాజరైన జిల్లా శాఖల అధికారులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:10వ తరగతి పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను చేసి పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్‌నాయక్‌తో కలిసి 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో 61 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో ఏ కేటగిరిలో 46 పరీక్ష కేంద్రాలు, బి కేటగిరిలో 9 పరీక్ష కేంద్రాలు, సి కేటగరిలో 6 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బి కేటగిరి కేంద్రాలను పోలీస్ స్టేషన్ లేదా పోస్టాఫీస్ ఏదో ఒకటి అందుబాటులో ఉన్న కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, సి కేటగిరిలో పోలీస్‌స్టేషన్ మరియు పోస్టాఫీస్ కూడా రెండు అందుబాటులో లేని కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా 295 పాఠశాలల నుంచి 10650 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని, అందులో 78 మంది విద్యార్థులు ఇది వరకే పరీక్ష తప్పిన ప్రైవేటుగా పరీక్షలకు హాజరు కానున్నట్లు, రెగ్యులర్ విద్యార్థులు 10572 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు డీఈఓ గోవిందరాజులు కలెక్టర్‌కు వివరించారు. ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు విద్యాధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు నిర్వహించే 10వ తరగతి పరీక్షలకు అధికారులు సమన్వయంతో పనిచేసి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి పరీక్షలను విజయవంతం చేయాలన్నారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా బస్సులను సకాలంలో నడుపాలని, విద్యుత్ శాఖ నిరంతరం విద్యుత్ సరఫరాను పరీక్షల సమయంలో ఆటంకం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ, మున్సిపల్ శాఖ అధికారులు శానిటేషన్ చేపట్టాలని, తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున విద్యార్థులకు డీహైడ్రేషన్ సమస్య ఒప్పందం కాకుండా ముందస్తుగానే వైద్య శాఖ శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మానసిక పరివర్తత సాధించేలా మానసిక నిపుణులను ఏర్పాటు చేసి వారి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచాలని డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. ఎండకాలం దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలన్నారు. సమీక్షా సమావేశంలో డీపీఓ కృష్ణ, డీపీఆర్ఓ సీతారాం, ఆర్డీఓ ఎర్రి స్వామి, పరీక్షల నిర్వహణాధికారి రాజశేఖర్‌రావు, ఆర్టీసీ డీఎం ధరమ్‌సింగ్, డీఎస్పీ మోహన్, విద్యుత్, పంచాయతీ, పోస్టల్ సూపరింటెండెంట్, పోలీస్, వైద్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల పై కేసులు పెట్టిస్తున్న మంత్రికి గుణపాఠం తప్పదు..

ప్రశ్నించిన బీసీలకేమో జైలు..తప్పు చేసిన మీ వర్గానికైతే రక్షణనా..?

మూడురోజుల్లోగా కొత్తకోట సీఐపై చర్యలు తీసుకోవాలి..

లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతాం..

బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసి రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త: ప్రభుత్వ నియంతృత్వ పోకడలను ప్రశ్నిస్తే బీసీ లపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి పై రానున్న ఎన్నికల్లో గుణపాఠం తప్పదని బీసీ పొలిటికల్ జేఏసి తెలంగాణ రాష్ట్ర ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ అన్నారు. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలో అక్రమ కేసులకు బలైన బీసీ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, ప్రశ్నించే గొంతుకలను ఫిర్యాదులు లేకుండానే అరెస్టులు చేస్తున్న పోలీసులు, కొత్తకోట సీఐ శ్రీనివాస్ రెడ్డి పై ఫిర్యాదు చేసి వారం రోజులు దాటిన ఆయనపై కేసు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. వనపర్తి జిల్లాలో అధికారులు రాజ్యాంగం ప్రకారం కాకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉద్యోగులు ప్రజలు కట్టిన పన్నుల నుంచే జీతాలు తీసుకుంటున్న సంగతి గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కేవలం వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన వీడియోను వేరే గ్రూపులో పోస్ట్ చేసినందుకే ఎలాంటి ఫిర్యాదు లేకుండా పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి విచక్షణారహితంగా కొట్టిన పోలీసులు బాదితుడి శివ యాదవ్ ఇచ్చిన ఫిర్యాదును మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదని, పోలీసులు ఉన్నది సామాన్య ప్రజానీకానికి న్యాయం చేయడానికా లేక నాయకులు చెప్పినట్లు వినడానికా అని ప్రశ్నించారు. మెజారిటీ ప్రజలైన బీసీ వర్గాల నుండి ఓట్లు వేయించుకోని గెలిచి మంత్రి పదవి పొంది నేడు అదే బీసీలను రాజకీయంగా అణచివేస్తూ తప్పుడు కేసులు బనాయించడమేంటని మండిపడ్డారు. గతంలో ప్రజారోగ్యంపై ప్రశ్నించిన నాపై, వాల్మీకి విగ్రహం ఏర్పాటు విషయంలో వాల్మీకి సోదరుడు నారాయణపై ప్రజల ఆస్తులు కాపాడాలని చేసిన యాదవ సామాజికవర్గానికి చెందిన మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య పై, ప్రజల తరుపున ప్రశ్నిస్తున్న తెలుగు(ముదిరాజ్) సామాజికవర్గానికి చెందిన నందిమల్ల అశోక్‌పై, ఇప్పుడు తెలంగాణ ఉద్యమకారుడు యాదవ సామాజికవర్గానికి చెందిన శివ యాదవ్ పై అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని, బీసీ లు నిన్ను గెలిపించుకున్నది అక్రమ కేసులు పెట్టించుకుని తన్నించుకోవడానికా అని మంత్రి వైఖరిపై మండిపడ్డారు. ఖాకీ డ్రెస్ వేసుకోని రౌడీలా వ్యవహరించిన కొత్తకోట సీఐపై చర్యలు తీసుకోవాలని 25/02/2023 పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, డీఎస్పీ, ఎస్పీ, డీజీపీ కూడా ఫిర్యాదు చేసినా అతనిపై చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నదెవరో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కొత్తకోట సీఐ 3రోజుల్లో సస్పెండ్ చేసి అతనిపై కేసు నమోదు చేయాలని లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతొ కలిసి వనపర్తి జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ధర్నా చేపట్టి కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొల్ల వెంకటయ్య, మాజీ ఎంపీపీ పద్మమ్మ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ,టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, బీసీ పొలిటికల్ జేఏసీ కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్ బాదితుడు శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వెంక్టన్‌ఆంధ్రటోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ టోల్ ప్లాజా 14వ వార్షికోత్సవం..

రక్తదానం చేస్తున్న టోల్ ప్లాజా సిబ్బంది

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్

అడ్డాకుల,మార్చి 04 ప్రభాతవార్త: అడ్డాకుల మండలం శాకాపుర్ టోల్ ప్లాజా 14వ వార్షికోత్సవం సందర్భంగా వెంక్టన్ ఆంధ్ర టోల్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ టోల్ ప్లాజా ఆవరణలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా 50మంది ఉద్యోగులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ నటరాజన్, అడ్డాకుల మండల రెడ్ క్రాస్ చైర్మెన్, తహసిల్దార్ కిషన్, మండల రెడ్ క్రాస్ వైస్ చైర్మెన్,సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, ప్రాజెక్టు మేనేజర్ మదన్ మోహన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధినిర్వహనతో పాటు సామాజిక సేవలను అలవర్చుకుంటే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్ని దానాల్లో రకనతదానం మిన్న అని అన్నారు. నేడు చేసే రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడినవారు అవుతారని, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 173మంది పిల్లలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వీరందరికి రెడ్ క్రాస్ ద్వారా ఉచితంగా రక్తం అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్ కుమార్, మైంటేనెన్స్ బాలమురగన్, రూట్ ఆఫీసర్ రాకేష్ గౌడ్, అకౌంట్స్ మేనేజర్ దిలీప్, ఎలక్ట్రికల్ ఇంచార్జీ సుభాష్, ఎక్విప్‌మెంట్ ఇంచార్జీ కిరిటి, క్యాషియర్ సురేందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పురపాలకముందు చట్ట వ్యతిరేకంగా కంపౌండ్ వాల్ నిర్మాణం..

ఊరంతా ఒక న్యాయం అనుచరులకు ఒక న్యాయమా..?

రోడ్డు వెడల్పులో చిత్రవిచిత్రాలు..

అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్.

క్వాలపై నిర్మించిన కాంపౌండ్ వాల్

వనపర్తి టౌన్,మార్చి 04 ప్రభాతవార్త: కనపడలేదా ఊరంతా ఒక న్యాయం అనుచరులకు ఒక న్యాయమా? రోడ్డు వెడల్పులో చిత్రవిచిత్రాలు అంటూ అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ ఎద్దేవ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలికముందు చట్ట వ్యతిరేకంగా కాంపౌండ్‌వాల్ ఎవరికి మేలు చేయడానికి అని ఆయన ప్రశ్నించారు. గతంలో మున్సిపాలిటీ ముందు వంకరటింకర కాల్వలు కట్టడం, ఉపాధ్యాయ అక్రమ కట్టడానికి మేలు చేసే విధంగా ఉందని పోరాడిన అచలపక్ష నేడు ఆ కాల్వలపై నిర్మించే సమయంలో రోడ్డే వెడల్పుకు విరుద్దంగా నిర్మిస్తున్నారని తెలుపడం జరిగిందని దాన్ని అధికారులు పెడచెవిన పెడుతున్నారని ఆయన తెలిపారు. మళ్లీ ఇప్పుడు కాల్వలకు అవతల నిర్మించవలసిన కాంపౌండ్ వాల్ నిబంధనలకు విరుద్దంగా ఇవతల వైపు నిర్మించడం చట్టవ్యతిరేక పని కాదా? అది ఎవరికి మేలు చేయాలని విద్య భవన్ అక్రమాలను బయటకు రానీకుండా చేయాలనే కదా అని అధికారులను ప్రశ్నించారు. వనపర్తి ప్రజలు తమ ఆస్తులు కోల్పోయి తమ ఇళ్ల ముందు రెండు ఫీట్లు మిగులుతే దానిపై డబ్బాలు వేసుకుంటే నిర్లక్ష్యంగా కాల్వ మీదకి ఎవరు రాకూడదని మున్సిపాలిటీ వారు తమకు అనుగుణంగా ఇష్టం వచ్చినట్లు ప్రజలపై జూలం చేస్తూ, ఇక్కడ మాత్రం కాల్వలకు ఇవతలగా కంపౌండ్ కట్టడం దేనికి సంకేతం అని అన్నారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలకు సేవ చేయడానికా లేక తమకు అనువుగా చట్టాలు చేస్తూ ప్రజలను ఇబ్బంది పెట్టడానికా, ఉన్నవారికి మేలు చేయడానికా అని ప్రశ్నించారు.

ఉరేసుకుని డిగ్రీ విద్యార్థి ఆత్మహత్య

ఉరేసుకుని మృతి చెందిన విద్యార్థి (ఫైల్)

నవాబ్‌పేట,మార్చి 04 ప్రభాతవార్త : డిగ్రీ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నవాబ్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై పురుషోత్తం తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జంబుల నరేష్ (18), డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కాగా నరేష్ గతవారం రోజులుగా ఏదో విషయం గురించి దిగులుగా ఉంటున్నాడు. జెరావు ఈ క్రమంలోనే శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇదిలా ఉండగా తన కొడుకు నరేష్‌కు ఎలాంటి దురలవాట్లు లేవని, అతని మృతిపై అనుమానాలు ఉన్నాయని మృతుడి తండ్రి రామయ్య ఆలోచిస్తున్నాడు. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జేఎల్, డీఎల్ సంస్కృత అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి..

వీపనగండ్ల,మార్చి 04 ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సంస్కృత అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ ప్రైవేట్ లెక్చరర్స్ సమితి అధ్యక్షుడు కట్ట శేఖర్ తెలిపారు. అదే విధంగా ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు సంస్కృత అధ్యాపకులకు 12నెలల జీతం ఇవ్వాలని కోరారు. సంస్కృత అధ్యాపకుల సమస్యలపై చర్చించుకోవడానికి ఈ నెల 6వ తేదీన ఉస్మానియాయూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ దగ్గర సమావేశం ఉంటుందని ఆయన తెలిపారు.

గౌరెడ్డిపల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

సర్పంచ్ సి. వెంకట్‌రెడ్డి

తెల్కపల్లి,మార్చి 04 ప్రభాతవార్త : మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో శనివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి 20 లక్షలు మంజూరు చేయగా ఆ నిధులతో గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభించినట్లు గ్రామ సర్పంచ్ సి. వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కృష్ణయ్య, గ్రామ పార్టీ నాయకులు పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

పదరలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

పదర,మార్చి 04 ప్రభాతవార్త : మండల కేంద్రంలో విద్యాబాలన్ ప్రైవేట్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల వేషధారణలో పాఠాలు బోధించిన తీరు అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో కలెక్టర్‌గా సతీష్, డీఈఓగా సింధుప్రియా, ప్రిన్సిపాల్‌గా బినమోని భార్గవి, ఎంఈఓగా కీర్తితోపాటు 50 మంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ గొల్ల ఎల్లయ్య యాదవ్, హెచ్ఎం మధు, గ్రామ సర్పంచ్ ప్రేమ్‌కుమార్, ఎంపిటిసి సునిత శ్రీను పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి..

జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి విశ్వనాథం లక్ష్మీ..

వనపర్తి ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త:మహిళలు అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా ఆర్యవైశ్య మహిళా విభాగం అదనపు ప్రధాన కార్యదర్శి విశ్వనాథం లక్ష్మీ పిలుపునిచ్చారు. ఆదివారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచంలో అత్యున్నత పదవులను అధిరోహించిన మహిళలతో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము లను మహిళలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినిల పట్ల సమాజంలో చిన్నచూపును విడనాడి వారికి అవకాశాలు కల్పించాలని ఆడపిల్లలను పుట్టనిద్దాం చవిద్దాం వారిని ఎదగనిద్దాం అని ఆడ పిల్లలు లేని సమాజాన్ని ఊహించుకోలేమని స్త్రీ, పురుషులు సమాన నిష్పత్తిలో కలిగి ఉండాలని ఆమె కోరారు. ఆడపిల్లలు ఆర్థిక భారాన్ని అధిగమించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతి గృహాలను సద్వినియోగం చేసుకోని ఐఎఎస్, ఐపీఎస్ లుగా దేశానికి సేవలు అందించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలను గౌరవించినప్పుడే కుటుంబాలు, ఆర్థిక, సామాజికంగా నిలదొక్కుకుంటాయని ఆమె అన్నారు.

జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిక్‌భాష కు శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వనాథం లక్ష్మీ(ఫైల్)

జిల్లా ఎస్పీ అపూర్వారావు కు శుభాకాంక్షలు తెలుపుతున్న విశ్వనాదం లక్ష్మీ (ఫైల్)

పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి:డీఈఓ గోవిందరాజులు

పదర,మార్చి 04 ప్రభాతవార్త : పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. పదర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి డీఈఓ గోవిందరాజులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన నల్లమల ప్రాంతం నుండి పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు త్వరలో పరీక్షలు జరగనున్నందున పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన కృషి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న 75 మంది విద్యార్థులలో పదిమంది అయినా 10/10 సాధించాలని విద్యార్థులకు సూచించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులుగా బి. శిరీష, ఎంఈఓగా నోసిన్, డీఈఓగా వేదస్విని, కలెక్టర్‌గా ఎం. రామ్‌చరణ్‌తో పాటు 30 మంది విద్యార్థులు ఛాత్రోపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా మంచిగా బోధించిన వారికి మెమెంటోలు, పాల్గొన్న వారందరికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసి ఛైర్మన్ నారయ్య, మాజీ ఎంపిటిసి ముత్యాలు, ఎంఈఓ బాలకిషన్, ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు రవిందర్, పీఈటి ఆంజనేయులు, నిరంజన్, బిక్కు, శివానంద్, శ్రీను, పుల్లయ్య, సురెందర్, పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు, విద్యార్థులతో డీఈఓ గోవిందరాజులు

ఆగిఉన్న ట్రాలీ ఢీకొని వ్యక్తి మృతి..

కేసు నమోదు : సీఐ సీతయ్య

నారాయణపేట ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : ఉట్కూర్ మండలంలో బసిరెడ్డిపల్లి తండా దగ్గర రోడ్డుపై ఒక ట్రాక్టర్ అడ్డంగా నిలుపుదల చేసిన వ్యక్తి డ్రైవర్ రోడ్డుపై ట్రాక్టర్ నిలుపుదల చేస్తే ఎవరైనా అనుకోకుండా ప్రమాదాలకు గురవుతారని తెలిసి కూడా రోడ్డుపై నిలపడం చట్టరిత్యా నేరం అని అలాంటివి ఇకపై జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా జరగకూడదని నిర్లక్ష్యంగా వ్యవహరించకూడదని రోడ్డుపై నిలుపుదల చేసిన వ్యక్తి జెనీమియాపై కేసు నమోదు చేసినట్లు విలేఖరుల సమావేశంలో తెలిపారు. ధన్వాడ గ్రామానికి చెందిన సుధాకర్ గత నెల 28 రాత్రి అందాజ ఏడు గంటల సమయంలో బజాజ్ ఫైనాన్స్‌లో కలెక్షన్ చేయడానికి ఉట్కూర్ మండలానికి వచ్చి తిరుగు ప్రయాణం వెళ్తుండగా రోడ్డుకు అడ్డంగా నిలిపిన ట్రాలీకి ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు అనంతరం ఆ వ్యక్తిని ఆటుగా వెళ్లేవారు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. సుధాకర్ భార్య మనస్విని ఫిర్యాదు మేరకు ఉట్కూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సదరు వ్యక్తిని నేడు రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ సీతయ్య, ఎస్సై రాములు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ సీతయ్య

ఎమ్మెల్యేను సన్మానించిన బోర్‌వెల్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

గద్వాల ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా బోర్‌వెల్స్ అసోసియేషన్ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన వీర న్న, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ గౌడ్‌లు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి గజమాల వేసి శాలువాతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గద్వాల జిల్లా బోర్‌వెల్స్ అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మైబు, లక్ష్మికాంత్, మహాదేవ్, పరశురాం, జాయింట్ సెక్రెటరీ అడివి ఆంజనేయులు,రంజాన్, శంకరప్ప, వెంకటేష్, కె. ప్రతాప్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కాళిదాసు, బద్రి, ఈశ్వర్, రాజు, రాజు (వావిలాల) కృష్ణ, ఖాజా, వీరన్న, శ్రీరామ్, లక్ష్మన్న, రాజు, ట్రెజరర్ తిప్పారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన పిల్లలు..

ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యుల ఆవేదన

లింగాల,మార్చి 04 ప్రభాతవార్త : మండలానికి చెందిన మాజీ సర్పంచ్ పల్లె నిరంజన్ కుమారుడు పల్లె బాలయ్య, కోడలు గీత ఇద్దరు మృతి చెందడంతో ఇద్దరు కుమారులుగా అనాథలుగా మారారు. మృతులు ఇద్దరు జీవనోపాధికోసం హైదరాబాద్ వెళ్లారు. గత ఏడాది రాఖీ పండుగ సందర్భంగా హైదరాబాద్ నుండి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా రోడ్డు ప్రమాదంలో పల్లెగీత మృతి చెందింది. మృతుడు బాలయ్య మళ్లీ హైదరాబాద్ వెళ్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించాడు. అటు భార్యలేని ఇటు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో మనస్తాపం చెంది హైదరాబాద్‌లో తన నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో గత నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఏడాది గడవకముందే తల్లిదండ్రులు ఇద్దరు మృతి చెందడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. అనాథలుగా మారిన పిల్లలను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. మృతుల పిల్లలు నాని,కన్న, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు పిల్లలు తన సొంత గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు.

అపరసంజీవికి ఆపద..!

- మళ్ళీ ఎండుతున్న వేపచెట్లు
- చెట్లచిగురుతో ప్రారంభమై మొత్తం ఎండిపోతున్న చెట్లు
- నలుపురంగులో మారి ఎండుతున్న చెట్లు
- వేప కనుమరుగైపోతుందేమోనని అందోళన చెందుతున్న ప్రజలు
- శాస్త్రవేత్తలు స్పందించి సూచనలు చేయాలని వినతి

దేవరకద్ర మార్చి 04 ప్రభాతవార్త: వేపవృక్ష సంపదకు..ఆపదవచ్చింది...ఔషదాలగనిగా పేరుగాంచిన ఆదుకొనే వృక్షం గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది.... పలుదేవతలను వేపవృక్షంతో పోల్చుతూ తెలంగాణలో పలు పండుగలు జరుపుకొంటాం. ముఖ్యంగా బోనాల పండుగ వచ్చిందంటే చాలు ముందుగా గుర్తుకు వచ్చేది వేపచెట్టే...అమ్మవారి గుళ్ళకు వేపతోరణాలు కట్టడం దగ్గరు నుంచి,ఉగాది పచ్చడిలో వేప పూవేపకొమ్మలేకుంటే అసలు బోనాల పండుగే లేదని స్థాయికి వేప పూతను ఉపయోగించడం అనాదిగా వస్తున్న ఆచారం. అంతేగాకుండా పెట్టుకొనే సబ్బుల దగ్గరినుండి వాడే టూత్‌పేస్టులు,ఆరోగ్యానికి ఎంతో మేలుచేసే టానిక్‌లు, క్రిమిసంహారక మందులలో కూడ వేపను తరచూ వాడుతుంటాము. అందుకే వేప ఎంతో ప్రధాన్యత సంతరించుకొంది. దీంతో వేప సుగుణాల మూటగా మారింది. దీంతో అపరసంజీవనిగా మారింది. ఇలా ఎన్నో సుగుణాలు కల్గిన వేపవృక్షాలు గత ఏడాది మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ చూసినా ఎండిపోయాయి. కొన్ని రోజుల తరువాత మళ్ళి వేపచెట్లు యధాస్థితికి చేరుకొన్నాయి. అయితే గత నెల రోజులుగా మళ్ళి అదే తరహాలో వేపచెట్లు మళ్ళి ఉండిపోవడం ప్రారంభించాయి.పచ్చదనాన్ని పూర్తిగా కోల్పోతున్నాయి.

కేవలం వేప చెట్లే ఎందుకు..

ఈ విధంగా ఏ చెట్లు కూడ ఇలా ఎండిపోవడం లేదు. ఎలాంటి వాతావరణాన్ని సైతం తట్టుకొనే వేప చెట్లు మాత్రం ఈ విధంగా ఎండిపోతున్నాయి. అన్ని చెట్లు ఈ విధంగా మారి ఎండిపోతే ఏదో వ్యాధి వల్ల ఈ విధంగా ఎండిపోతున్నాయని అనుకోవచ్చు. కేవలం వేప చెట్లు మాత్రమే ఈ విధంగా ఎండిపోతున్నాయి.దీంతో వేప చెట్లకు ఏదో జరుగుతుందని స్పష్టమవుతుంది. జిల్లాలోని ఏ గ్రామంలో చూసినా వేప చెట్ల పరిస్థితి ఇదే విధంగా ఉంది.

ఇలా ఎండిపోతున్నాయి...

వేప చెట్లు ముందుగా చిగురు కొమ్మలు ఎండిపోవడ ం ప్రారంభమై నల్లగా మారి అది కాస్త వ్యాపించి చెట్లంతా నలుపు రంగులో మారి ఎండిపోతున్నా యి. దీంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారం తో పచ్చదనంతో పరవళ్లు తొక్కుతున్న తరుణంలో తెలంగా ణలో ఈ విధంగా వేప చెట్లు ఎండిపోతుండటంతో ప్రజలు ఆంధోళన చెందుతున్నారు. వేప చెట్లు ఇలా మారిపోవడానికి ఆ చెట్లకు పోషకాల లోపమా..వాతావరణంలోని మార్పులా...కురిసిన వర్షాల వల్ల ఖనిజలవణాల కారణం వల్లనా,భూమిలో జరుగుతున్న పరిణామాలా అని ఎవరికి కూడ అర్థం కావడంలేదు. జిల్లాకే తలమానికంగా మారిన కొన్ని వందల ఏళ్ల చరిత్ర కలిగిన పిల్లలమర్రి చెట్టు ఎండిపోవడం ప్రారంభమైంది. దీంతో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి ఆ చెట్టుకు సంబందిత శాస్త్రవేత్తలను పిలిపించి తగు పరిక్షలు చేయించి దానికి కావలసిన చికిత్సను చేయించారు. అదే తరహాలో జిల్లాలో ఎండిపోతున్న వేప చెట్ల విషయంలో కూడ అదేవిదంగా స్పందిస్తే బాగుటుందని ప్రజలు సూచిస్తున్నారు. చెట్టు ఆకులు,చిగుళ్ళు కొమ్మల నుంచి ఎండిపోయినట్లుగా ముదురు ఇటుక రంగులో ఉంటూ కిందకు ఆకులు వాడిపోతున్నాయి. వేప అడవిమొక్కకు సంబందించింది కాబట్టి పరిస్థితి చేయి దాటక మందే ఈ విషయంలో ఆ చెట్లను సంరంక్షించే వృక్ష శాస్త్రవేత్తలను పిలిపించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

గతంలో శంషాబాద్ సమీపంలోని తోండుపల్లి వద్ద ఇలాగే..

గత ంలో శంషాబాద్ సమీపంలోని తోండుపల్లి వద్ద ఓ గ్రామంలో ఇదే తరహాలో వేప చెట్లు ఎండిపోయాయి. అయితే వెంటనే వృక్షశాస్త్రవేత్తలు స్పందించి వేప చెట్లు ఈ విధంగా ఎండిపోవడానికి కారణాలు తెలుసుకొన్నారు.చెట్లకు పలు రకాల పరిక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకొన్నారు. అప్పుడు ఆక్కడ వేప చెట్లు యదావిధిగా మారాయి. అధికారులు స్పందించాలి.

నేరస్తులకు శిక్షలు పడటంలో కోర్టు డ్యూటీ పోలీస్ అధికారుల పాత్ర కీలకం

గద్వాల ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : కోర్టులో చార్జిషీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడేందుకు కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులు కృషి చేయాలని, ఆయా కేసులలో శిక్షల శాతం పెరగడం ద్వారా పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పీ కె. సృజన కోర్టు డ్యూటీ పోలీస్ అధికారులకు సూచించారు. కేసులు నమోదై కోర్టులలో ఛార్జిషీట్ అయిన కేసులలో శిక్షల శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా పోలీసు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైన సాక్ష్యాధారాలు అయినటువంటి సాక్షుల వాంగ్మూలాలు, లేదా సాంకేతిక, వైద్య ఆధారాలను సేకరించి వాటిని సరైన పద్ధతిలో కోర్టుకు సమర్పించడం ద్వారా నేరస్తులకు కోర్టులో శిక్ష విధించడం జరుగుతుంది. తద్వారా నేరస్థుల్లో నేరాలకు పాల్పడాలంటేనే భయం కలిగే పరిస్థితి రావాలని, రానున్న రోజుల్లో నేరస్థుల నేరాలను నిరూపణ శాతాన్ని పెంపొందించాలని ముఖ్యంగా నేరస్థులకు శిక్ష పడటం ద్వారా బాధితులకు పోలీస్ వ్యవస్థపై మరింత నమ్మకం పెరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. నేరానికి పాల్పడిన నేరస్థుడికి కనీసం ఆరునెలల నుండి ఒక సంవత్సరంలోపైనా శిక్షపడటం ద్వారా నేరస్తులపై తీవ్ర ప్రభావం పడుతుందని, అందరు సంబంధిత నేరం గురించి మర్చిపోకముందే నేరస్థుడికి శిక్ష విధించడం ద్వారా నేరస్తులకు నేతాలు చేయాలంటే భయపడతారని అన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, కాంటెస్టెడ్ కేసులలో ట్రయల్స్ పూర్తిచేసి నిందితులకు శిక్షలు పడే విధంగా

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ

ఆయా కేసులలో నిందితులకు శిక్ష పడేందుకు కోర్టు డ్యూటీ అధికారులు కృషి చేయాలి: జిల్లా ఎస్పీ సృజన

కృషి చేయాలనీ, కోర్టు కేసు విచారణలో నిందితుల హాజరైన వివరాలు నమోదు చేయాలని కేసులలో సాక్షులను ప్రవేశపెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని ఎప్పటికప్పుడు సిసి నంబర్‌లను పొందేటట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చూసుకోవాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు.యుఓఐ కేసులలో త్వరగా విచారణ పూర్తి చేసి కోర్టులలో చార్జిషీట్ వేసి సిసి నంబర్లు పొందాలని ఆదేశించారు. కాంటెస్టెడ్ కేసుల ప్రతిదశను ఎప్పటికప్పుడు తమ దృష్టికి తీసుకురావాలని, కోర్టు డ్యూటీ అధికారులు, లైసెన్సింగ్ అధికారులు, ఎస్‌హెచ్‌ఓలు సమిష్టిగా పనిచేసి శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కోర్టు లైసన్ అధికారులు ఎస్సై రశద్, ఐటిసెల్ ఇంఛార్జి ఎస్సై రజిత, ఐటిడిసి ఆర్బీ సిబ్బంది, అన్ని పోలీస్ స్టేషన్‌ల కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్

గద్వాల ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త : పునరావాస కేంద్రాలలో పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని పునరావాస కేంద్రాలైన ర్యాలంపాడు, నాగర్‌దొడ్డి, ఆలూరు, చిన్నోనిపల్లి సెంటర్‌లలో పనులు వేగం పెంచాలన్నారు. చిన్నోనిపల్లలో పనులు ఎంతవరకు వచ్చాయని, ఎలక్ట్రిసిటి, వీధిలైట్‌ల కోసం పోల్స్ లైన్స్ వేశారా, ఎవ్వరైనా ఇల్లు కట్టుకోవాలంటే అంత రెడీగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రిసిటీకి సంబంధించి గ్రిడ్ సప్లై ఉందా, ఏఈలు అక్కడికి వెళ్లి సరిచూసుకోవాలని ఆయా ఊర్లలో ఉన్న సర్పంచ్‌లతో మాట్లాడి తెలుసుకోవాలని అన్నారు. నీటి సరఫరా, రోడ్లు, మిషన్ భగీరథ పైప్‌లైన్‌లకు సంబంధించన పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. గట్టు లిఫ్ట్ ఇరిగేషన్ 134 ఎకరాలకు సంబంధించి అవార్డు అయిపోయిందా, ఇంకా మిగిలిన వాటికి అవార్డు చేయాలని, పనులను ఆలస్యం చేయకుండా సంబంధిత ఇంజనీర్లు పనులు చేయించాలని అన్నారు. ఓబులోనిపల్లి రోడ్లకు సంబంధించి అవార్డు పంపించాలని అన్నారు. ర్యాలంపాడు 593 వాటికి అప్రూవల్ అయిందని, 636 పట్టాలు ఇచ్చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న వాటిని పంపిణీ చేయాలని అన్నారు. ర్యాలంపాడుకు ఎలక్ట్రిసిటికి సంబంధించి ఎస్టిమేట్ ఇవ్వాలన్నారు. మిషన్ భగీరథ ఆధ్వర్యంలో వాటర్ సప్లై నాగర్‌దొడ్డి ఆర్ఆర్ సెంటర్‌లో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాములు, నీటి పారుదల శాఖ అధికారి ఎస్ఇ శ్రీనివాస్‌రావు, ఈఈ రహిముద్దిన్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్‌రెడ్డి, ధరూర్ తహసిల్దార్ నరేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వ పథకాలే చేరికలకు మూలం:ఎమ్మెల్యే మర్రి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర అభివృద్ధి పనులను చూసి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పర్చుకునేందుకు కారెక్కుతున్నారని ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కౌన్సిలర్ ఇసాక్ ఆధ్వర్యంలో డాక్టర్ షమీ తన బృందంతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాభి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంబడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేస్తుందని, పేదలను అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి కులాల వారిగా అభివృద్ధి పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న మారుమూల ప్రాంతాలను సైతం అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేక నిధులను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తాండలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా నిధులను మంజూరు చేయడం విశేషమన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు... భారతదేశంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మేమందరం పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. పార్టీలో చేరిన వారిలో అజామ్ అలీ, స్వామి, ప్రవీణ్, సాయితేజ, ప్రదీప్, శివ, అఫ్రోజ్, మణిరాజు, సల్మాన్, ముఖీత్, సమత, పద్మ, హైమావతి, రియాజ్ తదితరులు ఉన్నారు. అనంతరం షమి పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యేతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, ఎలిమె సత్యం, నసీర్ తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే మర్రి జనార్థన్‌రెడ్డి

ఎన్నికలకు సంబంధించిన వీవీ ప్యాడ్స్ భద్రతను కట్టుదిట్టం చేయాలి..

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఈవీఎం గోదాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు

వనపర్తి ప్రతినిధి,మార్చి 04 ప్రభాతవార్త: వనపర్తి ఎన్నికలకు సంబందించిన వీవీ ప్యాడ్స్ భద్రతను కట్టుదిట్టం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఈవీఎం గోదాన్ని తనిఖీ చేశారు. వీవీ ప్యాడ్స్ లు భద్ర పరిచే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాకు వచ్చిన 443 వీవీపీఏటీఎస్ ను వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో ఈవీఎం గోదాంలో భద్రపరిచారు. జిల్లా కలెక్టర్ ఉదయం ఈవీఎం గోదాంకు చేరుకోని పెద్ద వాహనాల్లో వచ్చిన వీవీ ప్యాడ్స్‌లను పరిశీలించి ఓపెన్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ హైదరాబాద్ ఆదేశానుసారం 443 వీవీపీ ఏటీఎస్ హైదరాబాద్ ఈసీఐ ఎల్ నుంచి జిల్లాకు రావడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ఆర్డీఓ పద్మావతి, ఎంఆర్ఓ రాజేందర్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్ గట్టుయాదవ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, సీపీఎం జబ్బార్, బీఎస్పీ చెన్నరాములు, సీపీఐ రమేష్, టీడీపీ జమీల్, బీజేపీ రామ్మోహన్ పాల్గొన్నారు.

వీవీ ప్యాడ్‌లనుపరిశీలిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం:ఎంపీ పోతుగంటి రాములు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎంపీ రాములు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 04 ప్రభాతవార్త:పేద ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం అధునాతనమైన వసతులతో కూడిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిటవరమని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు మంజూరైన రూ.16వేల, హన్మంతు కాశన్నకు రూ.60వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎంపీ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరప్రధాయినిగా నిలుస్తోందన్నారు. ప్రమాదాల్లో గాయపడ్డవారు, అనారోగ్యాలతో బాధపడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేసుకునే అవకాశాన్ని సీఎం కల్పించారన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ వల్ల ఎంతో మంది నిరుపేదలు లబ్ధి పొందారని, నిరుపేదలు ఎంతో ధైర్యంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని ప్రాణాలతో జీవిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోతుగంటి భరత్‌ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.